కృతజ్ఞత అందుకో !" అంటూ ఆమె అందుకుంది బాటసారి చేతుల్లో నుంచి తన ముద్దుల బిడ్డని—"రాత్రి తుపాను ముందు అది ఏమంత అపాయం? ఏమంత అపాయం?" అన్నట్టు.

.... .... .... .... ....

## మదరాసులో "ఆనెస్టి"

స్థానిక్ "జనంగళ్" ట్రాముల్లో స్త్రీలకు చోటియ్యడంలో, బల్లబస్కీలు తియ్యలేక, ఎక్కినదగ్గర్నుంచి దిగేదాకా ఆదే విల బడ్డం నిలబడ్డం అలవాటు చేసుకున్నారు; కాని పైనుంచివచ్చిన "ఫ్లోటింగు పాప్యులేషన్" వాళ్లు—వాళ్ళల్లోను యువకులు—కొత్త కొత్తగా కాడికి మప్పబడే గిత్తరాయళ్లు—కూర్చుంటూ లేస్తూ, కూర్చుంటూ లేస్తూ ఏదో "లేడీ" నుండి "థాంక్సు" అందు కుంటూ కనువిందుగొలుపక మానరు—వెళ్ళిచూడండి వొక్కపారి మదరాసు!

"మిథిలాధినాద్" అలాంటి కొత్తగిత్తల్లో చేరేవాడై ట్రామెక్కడం తటస్థించింది ఆనాడు. ఎక్కి అందుకున్న మొక్కులకు లెక్కలేదు.—అయితే పారిస్‌కార్నర్ ఆ ప్రాం తాన్ని కూర్చోగలిగాడు, తన ప్రక్కనే "సీటు" కూడా ఒక చిన్నదానికి "సువిశాల మిదంవిశ్వం" అన్నట్టు చూపించ గలిగాడు! ఎప్పుడైతే ఆమె — ఆ చిన్నది — అతవి ప్రక్క కూర్చున్నదో, ఇతడు—ఈ మిథిలాధినాద్ నామధేయ మహా శయుడు, తన కోటుజేబులోంచి జేబురుమాలు, చెమటతుడుచుకో తీసికోవాలని లోపలివ్యూహ,—అసలు చేసినపని—పంట్లం జేబులో చెయిపెట్టుకు—తెలిసికోకుండా—"మనీపర్సు" పైకిపడేసి వూరు కున్నాడు; పడేసి ఆనడానికి వీల్లేదు. అది అతనిచేష్ట కానేకాదు;

ఆ "మనీపర్సు" తనంతన పైకిపడి వూరుకుంది. ఎక్కడ? ఆ యిద్దటి మధ్యనా!—ఇద్దఱూ కనుగోలేదు ఆ కాలమందు ఆ బహిర్గతనం. అక్కడే ఆ "కార్నర్" లోనే మిధిలాధినాద్ దిగిపోయినాడు. చిన్నదింకా ప్రయాణం సాగిస్తూవుంది. బహుశా రాయపురం టెర్మినస్ ఆమె గమ్యస్థానం కానగు.

మిధిలాధినాద్ దిగిన మఱుక్షణమందు, ఆమెకుగలిగిన, ట్రాముకుగలిగిన కదలికల కలయికలవల్ల ఆమెయొక్క చెయ్యి— మిధిలాధినాద్ పోగొట్టుకొన్న "మనీపర్సు" మీదపడింది. చెయ్యిపడనేలేదు, ఆమెగాజులు తనంతన "మనీపర్సు"కు తగిలి ఘల్లుమన్నాయి. ఏమా అని చూస్తే అవతల్ది "లెదర్!" తనది "స్కిన్"—అయితే "మనీ?" "హనీ!" అన్ క్లెయిండ్! అన్నోన్!

ఇటూ అటూ చూచింది చిన్నది! తనకు చోటిచ్చిన యువకుడు గానరాడు. "అనస్టు షీ" వెంటనే టెర్మినస్ దిగే దిగడంలో "కండక్టర్! ఇంగేవాంగో" అని పిల్చి మనీపర్సులో తన చిన్నఫోటో వొకదాన్ని కూడాపెట్టి, "ఈ పర్సు పర్సు ఎలావున్న దాన్ని ఆలా ఇందాకా నాప్రక్క కూర్చుని దిగి పోయిన ఆయన గనుక తిరిగి కనిపిస్తే ఇచ్చివేసివెయ్యి. ఆయన నీకు కనబడకపోతే, రేపు నేను తిరిగి కనిపిస్తాను, ఈ ఫొటోను బట్టి నన్ను పోల్చగలవు,—నాకు ఇచ్చేసెయ్యి!" అని ఆజ్ఞా పించినట్టు ఆనవెట్టి వొప్పజెప్పింది.

కండక్టర్ "పర్సు నల్లఇరికదు, పొన్ను పర్సా? పురుషునిపర్సా? తెరియంఇల్లే." అంటూ డ్రైవరు దగ్గఱకు తీసికొనివెళ్ళి "పొన్ను" ఫొటో చూపేడు. డ్రైవరు ఒకసారి

కన్నెగరేసుకుంటూ "ట్రామ్‌టాప్" విద్యుత్తంతి తగులు అటున్న దిటు త్రిప్పి, ట్రామ్ ముఖం మార్చి మైలాపూర్ చిహ్నం వివరంగా వదిలాడు.

మిథిలాధినాద్ ఎదో "లంచ్‌హోమ్" లోకి వెళ్ళి అప్పటికప్పుడే టిఫిన్‌కొట్టి, ఇట్టే పంట్లాం జేబులోకి ఖిలం వదిలించుకునేందుకు చెయ్యేస్తేడు. చేతికి సొమ్మునంచి తగల్లే! పొలికర్రుచుకు, అందరూ అతణ్ణిచూస్తూ ఎవడో పిచ్చివాడని అనుకునేలా, వస్తూయున్న పై ట్రామ్‌కొలుకు పరుగెత్తాడు. ట్రామ్‌డ్రైవర్ అతణ్ణి గుర్తించకో ఏమో దాటేశాడు. మిధిలాధినాద్ వేగంగా వెనకాలవచ్చిన బస్ ఎక్కి ట్రామును ఫ్లవర్ బజార్ ఆ ప్రాంతాన్ని "ఓవరటేక్" చేశాడు,— కండక్టరుకు "గుడ్‌మార్నింగ్" పెడుతూ—" మై—మై—మనీ-మనీపర్సు?" అని అడిగాడు, వాగురుస్తూ—ఊపుర్లు పొట్టిగా నిట్టుగా, దండడిగా మందంగా, ఎలావస్తే అలా కుస్తీ వస్తాదులా వదిలేస్తూ.

కండక్టర్ నవ్వుతూ అతనియొక్క పోయిన పర్సుపై ఖరి అందులోని వివరాలు అడిగాడు. మిధిలాధినాద్ ఎన్నెన్నో చెప్పగలిగాడు, చెప్పాడు. అన్నీ అందులో వున్నాయి,-ఎనిమిది పదిరూపాయలనోట్లు, ఒక ఆగిపోయిన రిస్టువాచీ, ఒక అరిగి పోయిన ఉంగరం, "సో ఆన్ అండ్ సో ఫోర్త్."—కాని అందులో ఒక "బ్యూటిఫుల్" పొన్నుఫొటో వుందని చెప్ప లేకపోయినాడు. "ఎలా ఇవ్వను పర్సు?" అంటాడు కండక్టర్. "ఇంకా ఏమున్నాయో సొల్లు అప్పా! సొల్లు! అప్పా!" అంటూ తెల్లనవ్వుకట్లు నురుపులా తేటపడుస్తూ. కండక్టర్—

"సే ఆనస్టు షీ! అప్పా! సే ఆనస్టు షీ!" అంటూ చిన్న దాని ఫొటో పర్సులోంచి పర్సులో ఆమె వుంచినట్టుగా చూపించాడు, పర్సుదవడలు నొక్కుతూ.

మిధిలాధినాద్ "షీ సాట్ బై మై సైడ్!" అన్నాడు విస్వేరపోతూ ఫొటో చూస్తూ. "లాస్టు డిస్ బై హర్ సైడ్!" అన్నాడు కండక్టర్ నవ్వుతూ "విసిల్" వేస్తూ—పర్సు మిధిలాధినాద్‌కు అందిస్తూ; ఇంకా అన్నాడు "ఛూజ్ మిస్టర్! ఫొటో ఆర్ పర్సు. రెండూకూడా వీల్లేదు!"

మిధిలాధినాద్ "నెక్ట్సుహాల్టు" దాకా ఆలోచించి ఆలోచించి—"ఆనెస్టు కండక్టర్! నే నామెను ప్రేమిస్తున్నానని చెప్పు. ఆ ఫొటో నా దగ్గరే ఉంచుకొంటా!" అంటూ మనీపర్సులోంచి ఆ పిల్లఫొటోతీసుకు తన లోజేబులో ఇముడ్చుకుంటూ "ఆనెస్టు కండక్టర్! నే నామెను ప్రేమిస్తున్నానని చెప్పు!" అంటూ పర్సు కండక్టరుకు బహూకరించాడు.

పోయింది పర్సుకాదు ప్రియురాలి ఛాయాచిత్రం అన్నంత సాక్ష్యంగా ఫొటోదాపునే చేయి నుంచుకున్నాడు అతి భద్రంగా!

ఆ ఆనెస్టు కండక్టరు మరి మళ్ళీ అనేకమంది మదవతుల్ని "ఆనెస్టు షీ! ఆనెస్టు షీ!" అని లోలో అనుకుంటూ ఆనవాలు పట్టి ఆమెకు మిధిలాధినాద్ సందేశం వెలిబుచ్చాలనుకున్నాడు గాని, ఫొటో తనవద్దనుగాక మిధిలాధినాద్‌వద్ద వుండిపోవడంచేత, పోల్చలేకపోయినాడు. ఆ ఆనెస్టు షీ, ఇప్పటికీ అన్ ఐడెంటి ఫైడ్! ఎప్పటికీ అన్ ఐడెంటిఫైడ్!